అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



2

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 07 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## అక్రమ నిర్మాణాలా..
# లైట్ తీసుకో







- తీరు మార్చుకోని అధికారులు
- కొనసాగుతున్న ఇల్లీగల్ కన్స్ట్రక్షన్
- చోద్యం చూస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది
- ఉన్నతాధికారుల తీరుపై సర్వత్రా అనుమానాలు
- శేరిలింగంపల్లి సర్కిళ్లలో సిబ్బంది ఇష్టారాజ్యం

**శేరిలింగంపల్లి - నినాదం న్యూస్:** స్టిల్ట్ ప్లస్ 2 లేదా 3కు పర్మిషన్ తీసుకుంటారు,నిర్మాణం మాత్రం ఐదు అంతస్థులు దాటుతుంది. జీహెచ్ఎంసీ ఇచ్చే పర్మిషన్ కు,కట్టే కట్టడానికి ఎక్కడా సంబంధం ఉండదు.అయినా ఇబ్బడి ముబ్బడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తూనే ఉంటాయి.తక్కువ స్థలంలో ఎక్కువ అంతస్థులు ఎలా నిర్మించాలన్నది శేరిలింగంపల్లి, సర్కిల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను చూస్తే అర్ధమవుతుంది.ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తారే తప్పా అక్రమార్కులపై సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోరు. ఇదిగో అదిగో అంటూ మాటలు చెబుతున్నా వాస్తవంలో మాత్రం ఎక్కడా పనిచేస్తున్న దాఖలాలు కానరావు. ఆధారాలు చూపినా అవేమీ పట్టించుకోరు. తమ సర్కిల్ పరిధిలో ఏం జరిగినా ఉలుకూపలుకు ఉండదు. కిందిస్థాయి అధికారుల నుండి మొదలు ఉన్నతస్థాయి ఆఫీసర్

మిగతా2లో

## అభివృద్ధిలో ఆదర్శంగా
# పటాన్చెరు డివిజన్

**కోటి 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి,ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** పటాన్చెరు డివిజన్ ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీ శిశు మందిర్ రోడ్డు, బండ్లగూడ కాలనీలలో కోటి 60 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్మశాన వాటికలో కార్పొరేటర్ మెట్టు కుమార్ సౌజన్యంతో నిర్మించ తలపెట్టిన దహన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు డివిజన్ పరిధిలో మౌలిక వసతులు కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, గోపాల్, ధనరాజ్ గౌడ్, చంద్రశేఖర్, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన దక్షిణ మధ్య రైల్వే జడ్ఆర్‌జీయూసీసీ సభ్యుడు

**శేరిలింగంపల్లి: నినాదం న్యూస్:** మంగళవారం లింగంపల్లి రైల్వేస్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే జడ్ఆర్‌జీయూసీసీ సభ్యుడు డాక్టర్ కాశీనాథ్ సందర్శించారు. స్టేషన్‌లోని సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం లింగంపల్లి రైల్వేస్టేషన్‌లోని ప్లాట్ ఫారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో కవరింగ్ ప్లాట్‌ఫారమ్ లేకపోవడంతో 2, 3, 4 ప్లాట్‌ఫారమ్‌ల ప్రయాణికులు ఎండ, వానలకు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల కవర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. వేదికలు. లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో ఇప్పటి వరకు ఒకే కూలీ ఉండే సమస్య ఉందని, అందుకే మరో 5 మంది కూలీలు అవసరమని గుర్తించామన్నారు. పార్శిల్ కార్యాలయ భవనం అసంపూర్తిగా ఉందని, వెంటనే నిర్మించాలని సూచించారు. స్టేషన్ కు చేరుకోవడానికి అప్రోచ్ రోడ్డు కావాలని కోరడమే కాకుండా రైల్వేస్టేషన్ నుంచి బీహెచ్ ఐఎల్ కు బస్సు సౌకర్యం, ప్రయాణికులకు లాక్ రూమ్ సౌకర్యం ఉందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఎ రాజు, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎన్ మధుకుమార్, రైల్వే స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

● మండల వైద్యాధికారి బి సురేష్ కుమార్

**కారేపల్లి, ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు కారేపల్లి మండల పరిధిలోని ఉన్న పల్లె దవాఖానాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని మండల మెడికల్ ఆఫీసర్ బి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

● ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధిలోని విభాగాల అధికారులతో కాప్రా డిసి ముకుంద రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, తమ డివిజన్ లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు బొంతు శ్రీదేవి, దేవేందర్ రెడ్డి, ప్రభాస్, శాంతి సాయి జెన్ శేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణను పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్)**
చిలకా నగర్ డివిజన్ కు చెందిన రిటైర్డ్ సీఐ లక్ష్మీనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి తనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్, మాసా శేఖర్, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలా.. లైట్ తీసుకో

(మొదటిపేజీ తరువాయి..)
వరకు ఇదేతంతు. జీహెచ్ఎంసీ సిబ్బంది పనితీరుపై రోజుకో ఆరోపణ వస్తున్నా.. పూటకో పత్రికలో వార్తలు వెలువడుతున్నా.. సోవాట్.. వీ డోంట్ కేర్ అంటారే తప్పా ఎక్కడా ఎలాంటి చర్యలు తీసుకోరు.

**గల్లీకో అక్రమ కట్టడం..**

శేరిలింగంపల్లి సర్కిల్‌లో ప్రతీ కాలనీలో పదుల సంఖ్యలో నిర్మాణాలు సాగుతున్నాయి. అందులో చాలావాటికి జీహెచ్ఎంసీ నుండి అనుమతులు లేనివే ఉన్నాయి. నిర్మాణానికి అప్లై చేసినప్పుడు పేర్కొన్నదానికి, కొనసాగుతున్న కట్టడానికి ఎక్కడా పొంతన ఉండదు. స్టిల్ట్ ప్లస్ 2 లేదా 3 అంతస్థుల నిర్మాణానికి అనుమతి ఉంటే కట్టడం మాత్రం ఐదు అంతస్థులు ఉంటుంది. అయినా ఇదేమని ప్రశ్నించరు సంబంధిత అధికారులు. ఎవరైనా సదరు నిర్మాణంపై ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చి కూల్చాల్సిన అధికారులు, కంప్లెయింట్ కాపీని బూచిగా చూపించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందులో సర్కిల్ కింది స్థాయి సిబ్బంది, ఉన్నతాధికారులు వరకు అందరూ కలిసి పంచుకుంటారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై తరచూ ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈమధ్యకాలంలో కొందరు బిల్డర్లకు, ఇంటి యజమానులకు నోటీసులను జారీ చేసిన జీహెచ్ఎంసీ, కానీ నేటికి వాటిపై ఎలాంటి చర్యలు కూడా తీసుకొని పరిస్థితి. మూడుసార్లు నోటీసులు జారీచేసి అక్కడి నుండి ఎలాంటి జవాబు రాకున్నా.. మిన్నకున్న సందర్భాలు ఉన్నాయి అంటే ఏ స్థాయిలో అధికారుల మేనేజ్ సాగుతుందన్నది అర్థం అవుతోంది.

**ఫిర్యాదులు అందినా పట్టించుకోరు...**

సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న ఇల్లీగల్ నిర్మాణాలపై తరచూ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. అవి అక్రమ కట్టడాలని తెలిసినా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేంటి అంటే మాపై రాజకీయ నాయకుల ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో మీకేం తెలుసు..? మా పని మాకు చేసుకోనివ్వడం లేదు. మమ్మల్ని ఏం చేయమంటూరు..? అంటూ ఇటీవల ఓ అధికారి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇంకొన్ని నిర్మాణాల పట్ల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారంలో డీసీలు కీలక పాత్ర పోషిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అదే విధంగా టీపీఎస్ సిబ్బంది కూడా ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారని, బిల్డింగ్ కు ఇంతా అని రేట్ ఫిక్స్ చేసి వాటాలు వేసుకుంటున్నారని బాటంగానే చర్చించుకుంటున్నారు. అలాగే పలు నిర్మాణాలకు నోటీసులు జారీ చేసినా నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు సరికదా ఇంకా స్పీడ్ పెరిగాయి. త్వరగా పూర్తిచేసి కలర్స్ వేసేయండి అంటూ బిల్డర్లకు కొందరు మున్సిపల్ సిబ్బంది ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం.

**సర్కిళ్లలో అవినీతి జలగలు..**

శేరిలింగంపల్లి సర్కిల్ -20 పరిధిలోని కొండాపూర్, అంజయ్య నగర్, గచ్చిబౌలి, రాఘవేంద్ర కాలనీ, శిల్పా లే అవుట్, కాంతివనం, రాజ రాజేశ్వరీ కాలనీలలో వందలాది నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వీటిలో చాలా కట్టడాలు అనుమతికి మించి జరుగుతున్నాయని అధికారులే చెబుతున్నారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ జంట సర్కిల్ లో పనిచేసే ఓ అధికారి పక్కా కమర్షియల్ అని, ఆయన కనుసన్నల్లోనే ఈ అక్రమకట్టడాలు కొనసాగుతున్నట్లు తోటి సిబ్బంది చెవులు కోరుకుంటున్నారు. ఇలా ఈ సర్కిల్ లో పనిచేసే అధికారులు పనివిషయంలో కాకుండా అక్రమార్కులతో అంటకాగుతూ వారికి సపోర్ట్ చేయడంలో పోటీపడుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులు మాత్రం ఫుల్ గా నింపుకుంటున్నారన్న ఆరోపణలు బోలేడున్నాయి. సర్కిల్ లో సాగుతున్న ఇల్లీగల్ కట్టడాలపై జోనల్ కమిషనర్లు ఎందుకు చోద్యం చూస్తున్నారన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రోజురోజుకు విమర్శలు వెల్లువెత్తుతున్నా ఉన్నతాస్థాయి అధికారులు పట్టనట్లు ఉండడం వెనక ఏదో మర్మం ఉందన్న అనుమానాలు సామాన్యుల మదిలో మెదులుతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూద్దాం.

# ఇష్టపడి చదవండి.. లక్ష్యాన్ని సాధించండి

● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి,ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి.. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మంగళవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో.. పటాన్చెరు అమీన్పూర్ రామచంద్రపురం మండలాలతో పాటు తెల్లాపూర్ అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు జి.వి.ఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వీరేందర్ చే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రారంభమయ్యే వరకు ఇంట్లో ఫోన్లో, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధుల చే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వీరేందర్, డాక్టర్ పూర్ణ కృష్ణ, ఎంఈఓ రాథోడ్ లు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, పట్నం రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ భద్రారెడ్డిని, జీడిమెట్ల సిఐ శ్రీనివాస్‌ను కలిసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సమక్షంలో ఆయన తనయుడు మల్లారెడ్డి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ భద్రా రెడ్డి ని మర్యాదపూర్వంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఎత్తరి



మారయ్య ఉన్నారు.

**జీడిమెట్ల శ్రీనివాస్‌కు సత్కారం**

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్



శ్రీనివాస్ గారిని మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సత్కరించిన జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పోలే శ్రీకాంత్ ఉన్నారు.

# పరకాలలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం...



**పరకాల, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
పరకాల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. పరకాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరియు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ ఇంట్లో పట్టణ అధ్యక్షులు కోయడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొయ్యాడ శ్రీనివాస్ మాట్లాడుతూ బానిస కుక్క బాల్క సుమన్ నీవు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు నీవు కెసిఆర్ కేటీఆర్ ల బానిసవు వాళ్ళు విసిరేసిన బొక్కను పట్టుకొని వేలాడుతున్నావు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరిని మోసం చేసిళ్ళు కాబట్టే టిఆర్ఎస్ పార్టీనీ నిన్ను తన్ని తరీమేయడం జరిగింది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అందిస్తుంటే చూసి ఓర్వలేక మీరు నెమరువేయలేక పోతున్నారు. తెలంగాణ రాష్ట్ర సొమ్మును కాజేసీ కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్న మీరు ఈరోజు మాట్లాడుతున్నారా? బిడ్డా బానిస కుక్క బాల్క సుమన్ గుర్తుపెట్టుకో రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన నీకు చెప్పుల దండాలు పడడం ఖాయం అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి ఉపాధ్యక్షులు సూర సతీష్ వర్కింగ్ ప్రెసిడెంట్లు పోరండ్ల వేణు, మంద నాగరాజు, కోలుగురి రాజేశ్వర్ ఎండి రంజాన్ అలీ, పూజారి సాంబయ్య, చిన్నాల గోనాద్, బుర్ర రాజమౌళి,ఆలేటి రాజు, ఎండి షఫీ, దిలీప్, గూడెల్లి సదన్ కుమార్ మహమ్మద్ అష్రఫ్, మెరుగు శ్రీనివాస్ పసుల విజయ లక్కం వసంత మడికొండ లలిత, తిరుపతి రావు గొట్టే రమేష్ మచ్చ సుమన్ బొచ్చు భాస్కర్ ఏకు బొబ్బిలి బొచ్చు సల్మాన్ బొచ్చు భాస్కర్ బొచ్చు అనంత్, కుమార్, గోపి సురేష్ రవికుమార్ హాజీ, బాలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

**కేసముద్రం, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్ నియోజకవర్గము ఇనుగుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెళ్ళి సతీష్, అల్లం నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు బల్కా సుమన్ ను ప్రేరేపిస్తున్న బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి నాయక్ పాల్గొని మీడియాతో మాట్లాడాతూ.. అరె సుమన్ నువ్వు ఒక చెప్పు చూపిస్తే పది చెప్పులతో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని,అదే చెప్పులతో నీ మెడలో వేసి ఊరేగిస్తామని కాబట్టి ఇటువంటి చిల్లర రాజకీయాలు



చేయటం మానుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి గారి పై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేదంటే నీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని,నిప్పులు చెరిగారు. ఆనాడు పార్లమెంట్ లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం కాంగ్రెస్ ఎంపిలం కొట్లడినారు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు బిల్లు పాస్ అయ్యే సమయంలో పార్లమెంట్‌లో కేసిఆర్ లేదు, తల్లి శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకుంటే మీ బ్రతుకులు ఏమిటో తెలుసుకోవాలని గుర్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కురెళ్లి సతీష్, కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర రావు, డి సి సి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, ఇనుగుర్థి పట్టణ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డీ, జిల్లా కార్యదర్శి చిన్నల కట్టయ్య, జిల్లా నాయకులు బైరి అశోక్ గౌడ్, గుజ్జునూరి బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు సూచనలు పాటించాలి..

### ప్రమాదాల నివారణ పోలీసుల లక్ష్యం
### ఆత్మకూర్ సీఐ రవిరాజ్..

**పరకాల, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
సుదీర్ఘ ప్రాంతాల నుండి మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తే ప్రమాదాల నివారించవచ్చని సీఐ రవిరాజు అన్నారు. మంగళవారం హనుమకొండ మండలం ఆరేపల్లి గ్రామం జాతీయ రహదారి 163నుంచి మహమ్మద్ గౌస్ పల్లి వరకు ప్రమాద స్థలాలను గుర్తించామన్నారు. డిస్నీల్యాండ్ సమీపంలో, ఎన్ఎస్ఆర్ హోటల్ నుంచి గూడపాడు క్రాస్ రోడ్ వరకు, నీరుకుల్లా క్రాస్ రోడ్, కటాక్షపురం మత్తడి, కటాక్షం చెరువులో లోతైన గుంతల గుర్తించి ప్రమాద సూచిక బోర్డులను, ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపుల పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని,చెట్లను తొలగించి వాహనదారులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెరువు మత్తడి పై ఉన్నసిమెంట్ పోల్స్ కు వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్ వేయిస్తున్నామన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా అనుకోను ఉన్న



బావుల చుట్టూ పహాడి గోడలను నిర్మాణం చేసి ప్రమాదాలను నివారిస్తున్నామన్నారు. పోలీస్ చెక్ పోస్టులతో పాటు పోలీసుల పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు ఎప్పటికప్పుడు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని సీఐ రవిరాజ్ తెలిపారు.

# నడికూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం...

**పరకాల, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో ఇంకా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని భ్రమలో ఉండి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మలు దహనం చేయడం జరిగింది. దానిలో భాగంగా నడి కూడా మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసిస్తూ బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనిన్న జరిగినటువంటి మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం లో రేవంత్ రెడ్డి పైన అనుచిత వాక్యాల ను తీవ్రంగా నడికుడా కాంగ్రెస్ మండల శాఖ ఖండిస్తున్నారని అన్నారు. బాల్క సుమన్ అధికార పార్టీ లో ఉన్నాట్లు భ్రమ లో ఉండి బలుపు ప్రదర్శన చేయడం. సరైన చర్య కాదు ఇదే బలుపు కొనసాగితే త్వరలో కాంగ్రెస్ కార్యకర్తలు నీకు దేహ శుద్ధి చేయడం తప్పదు అని హెచ్చరిస్తూ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికుడ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహాల్ రావు,నడికుడా గ్రామ అధ్యక్షులు తాళ్ల నవీన్, నడికుడా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోడెపాక ప్రశాంత్, నడికుడా మండల యూత్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి, నడికూడా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, నడికూడా మండలం కోశాధికారి తలగంప రాజు, నడికుడా మండల యువ నాయకులు పాడి వివేక్



రెడ్డి,నడికుడా మండల ఉపాధ్యక్షులు బొట్ల రవీందర్, నడికుడా గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జిల శ్రీనివాస్, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు చాడ రవీందర్ రెడ్డి, బళ్ళు రమేష్, దేవ్ రమేష్, బందెల దామోదర్,మొగిలి, సురేందర్, విజేందర్,మరియు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్‌బాల్‌లో తృతీయస్థానం

- కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్



**కేసముద్రం, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కు చెందిన విద్యార్థినికి జాతీయ స్థాయి నెట్ బాల్ లో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. జనవరి 31 నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బోరవానిలో జనవరి 31 నుంచి జరిగిన 36వ జూనియర్ జాతీయ నెట్ బాల్ ఫాస్ట్ ఫైవ్ ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొన్న పాఠశాలకు చెందిన విద్యార్థిని గుగులోతు ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. ఈ సందర్భంగా ఐశ్వర్యను యాకాంతం గౌడ్, ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్ , పీఈటి డెక్క లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయులు సన్మానించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### పాఠశాల నుండి బదిలీపై వెళ్లినటువంటి సురేఖ మేడం కు ఘన సన్మానం

**కేసముద్రం, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
రంగాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మరియు పాఠశాల నుండి బదిలీపై వెళ్లినటువంటి సురేఖ మేడంని



సత్కరించుకోవడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని క్రమశిక్షణతో చదివి అనుకున్నది సాధించాలని చెప్పడం జరిగింది బదిలీపై వెళ్లినటువంటి సురేఖ మాట్లాడుతూ రంగాపురం పాఠశాలలో పనిచేయడం అదృష్టంగా భావించడం జరిగింది. ఈ స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా దీక్షిత్ వ్యవహరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ సరిత రాజ్ కుమార్ సంతోష్ అశోక్ లక్ష్మణమూర్తి పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ 2వ డివిజన్ గుండ్ల సింగారం భగత్ సింగ్ నగర్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు పర్యటించి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, నీటి సమస్య, మీద ప్రజలతో చర్చించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించినారు. తదనంతరం బిఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 100 మందిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్, భగత్ సింగ్ కాలనీ అధ్యక్షుడు దాసు, 2వ డివిజన్ అధ్యక్షుడు రఘు, మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన, హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సోషల్ మీడియా ఇంఛార్జి పుట్ట తిరుపతి, కోశాధికారి కృష్ణ, ప్రజాప్రతినిధులు, మహిళ సోదరిమణులు, పార్టీలో చేరిన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్, దంత పరీక్షలు

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
గుత్త వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయంలో కాయిన్స్ క్యాన్సర్ క్లినిక్స్, క్లోవ్ డెంటల్ వారి సౌజన్యంతో ఉచిత ఓరల్ క్యాన్సర్,మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్, ఉచిత దంత పరీక్షలను నిర్వహించినట్లు గుప్త వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, రేడియేషన్ రహిత, అత్యంత గోప్యంగా, మానవ స్పర్శ లేకుండా ఉచిత ఓరల్ క్యాన్సర్ మరియు మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్టులు అదేవిధంగా క్లోవ్ డెంటల్ వారి సౌజన్యంతో ఉచిత దంత పరీక్షలు కూడా నిర్వహించామన్నారు . దాదాపు 100 మంది కి పైగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకున్నరన్నారు ఈ క్యాంపు బుధవారం కూడా నిర్వహించబడుతుందని పరీక్షలు అవసరమైన వారు హాజరు కావచ్చని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో స్థానిక వార్డ్ కౌన్సిలర్ యామ కవిత దయాకర్,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ దైద రజిత రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు అయితగాని స్వామి గౌడ్, కంచర కుంట్ల గోపాల్ రెడ్డి,హరికృష్ణ, నాగులవంచ



వెంకటేశ్వర రావు, రంగ వెంకన్న,శిలా సత్యనారాయణ, బూరుగు కృష్ణ,కొల్లోజు శ్రీనివాస్ , ఏపీఎస్ అమరెందర్, గుత్తా సుఖేందర్ రెడ్డి పి.ఎ. రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలు తెలిసిన నాయకుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- **త్రాగునీటి అవసరాల కోసం నీటి విడుదల చేసిన మంత్రికి ధన్యవాదాలు...**
- **చిలుకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీత వెంకన్న**

**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
ప్రజల సమస్యలు తెలిసిన ఏకైక నాయకుడు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని చిలుకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీత వెంకన్న అన్నారు.వేసవికాలంలో ప్రజలకు మూగజీవాలు తాగటానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని తక్షణమే నీటిని విడుదల చేసిన సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మహాకూటమి నాయకులు మంగళవారం పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ చిలుకూరు మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీత వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణ,మాజీ సర్పంచ్ ఏ మోడీ నరసరావు, వేమూరి బ్రహ్మయ్య , కూటమి అధ్యక్షుడు వేమూరి



నాగేశ్వరరావు, వేమూరి సురేష్, అమరగాని సైదులు, వెంకయ్య,లింగయ్య, మట్టయ్య ,రామయ్య ,వీరయ్య ,అమర గాని నరసింహారావు,, అమరగాని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో నీటి కోసం అల్లాడుతున్న దళితులు

**పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు**

**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని ఎస్సీ 2వ వార్డ్‌లో సుమారు రెండు నెలలుగా పంచాయతీకి సంబంధించిన త్రాగు నీరు రాక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.. ఇదే విషయమై అధికారులకు పలుమార్లు సమస్యను విన్నవించుకున్నా, గ్రామ సభలో ఇదే విషయాన్ని ప్రస్తావించి నప్పటికీ సమస్యను పరిష్కరించలేదని పేర్కొన్నారు. సమస్య తీవ్రతను తెలియపరచడుకే రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని దళితులుఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిగో గొప్ప నీటి అవసరాలు తీర్చే వార్డులో బోరింగ్ సైతం తీసేసారని దీంతో నీటి సమస్య ఇంకా తీవ్రమైంది పంచాయతీ అధికారులు ఎస్సీ వీధిలో సమస్య ఉందని చెప్పిన పట్టించుకోవటం లేదని వారు



ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని దళితులు కోరుతున్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం స్పెషల్ డ్రైవ్

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో నేటి నుండి 15 వ తేదీ వరకు పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎల్.భాస్కర్ తెలిపారు. తొమ్మిది రోజులు జరిగే ఈ స్పెషల్ డ్రైవ్ లో పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణాల పరిరక్షణ, పారిశుద్ధ్యం, చెత్తాచెదారం తొలగింపు,



వైకుంఠ ధామాల్లో పిచ్చి మొక్కల తొలగింపు, మురికి కాలువలను శుభ్రం చేయడం, రక్షిత మంచినీటి సరఫరా నీటి ట్యాంకులను శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేయడం, గ్రామాల్లో డ్రై డే పాటించేలా చర్యలు తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గూర్చి ప్రజల్లో అవగాహన కల్పించడం, తదితర పనులపై స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. నేడు గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలతో మొదలై, పారిశుద్య కార్మికుల సన్మానంతో స్పెషల్ డ్రైవ్ ముగియనుంది.

## ఐదవ రోజుకు చేరిన వర్కింగ్ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

**చౌటుప్పల్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని 113 ,114 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూమిని కాపాడటంతో పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ స్థానిక మండల వర్కింగ్ జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న మండల పాత్రికేయులు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మండల జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేపట్టామని అన్నారు. చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాలు కేటాయించి నిరుపేదలైన జర్నలిస్టులను ఆదుకోవాలని అధికారులను కోరారు. జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రతి జర్నలిస్టుకి 10 లక్షల ఆరోగ్య భద్రత వర్తించేలా ప్రభుత్వం చర్యలు




చేపట్టాలని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత...

**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు అనంతగిరి పోలీసులు వేరువేరు ప్రాంతాలలో పట్టుకున్నారు. అనంతగిరి ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఉదయం సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా జగ్గయ్యపేట శివారులో మునేరు వాగు నుండి గొండ్రియల గ్రామం మీదుగా కోదాడ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని, డ్రైవర్ రేఖల వెంకటరమణ పై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ఇదే క్రమంలో మధ్యాహ్నం సమయంలో అనుమతులు లేకుండా గొండ్రియల గ్రామ శివారులోని పాలేరు వాగు నుండి కోదాడకు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గ్రామ శివారులో పట్టుకొని, డ్రైవర్ నెల్లూరి నరేష్ పై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి



**మునగాల, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. మంగళవారం నరసింహులగూడెం నందిపాటి శేఖర్ సహకారంతో జడ్పిహెచ్ఎస్ నరసింహులగుడెం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ పెన్సిల్లు పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ... విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని అన్నారు.కష్టపడి చదివితేనె మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.మంచి ప్రయోజకులుగా మారి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుక రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, గ్రామస్తులు సోమవంగు వెంకటేశ్వర్లు, సోమవంగు నరసయ్య,మారం వుదయమ్మ,పోకల గామయ్య, సోమపంగు రమేష్,వంశీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిసి ఉద్యోగుల డైరీని ఆవిష్కరించిన డిఎస్పి వెంకటగిరి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ క్యాలెండర్, హ్యాండ్ బుక్‌లను మంగళవారం మిర్యాల డిఎస్పి వై వెంకటగిరి ఆవిష్కరించారు. డీఎస్పీ వెంకటగిరి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులువినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు మారం శ్రీనివాస్, బిసి సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజు,నాగభూషణం సుధాకర్, రామచందర్ పాండురంగ సీతారాములు మధు లక్ష్మణ్ హేమేందర్ సింగ్ శ్రీధర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# స్టోన్ క్రషర్ క్వారీని కొనసాగిస్తే చర్యలు

- ప్రత్యేక అధికారి దశరథ్

**మునిపల్లి ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)** మునిపల్లి మండలంలోని చీలపల్లి, కల్లపల్లి బేలూరు శివారులో గల స్టోన్ క్రషర్ క్యారీని కొనసాగిస్తే చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి దశరథ్ నిర్వాహకులకు హెచ్చరించారు. చీలపల్లి శివారులోని స్టోన్ క్రషర్ క్యారీని మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ రాత్రి సమయంలో తిరిగి పనులు కొనసాగిస్తున్నారని గ్రామస్తుల ఫిర్యాదుతో మంగళవారం క్వారీని పరిశీలించారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఉత్తర్వుల ప్రకారం మూసివేసిన స్టోన్ క్యారీ తిరిగి కొనసాగిస్తే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జనరేటర్ సహాయంతో రాత్రి సమయంలో క్యారీ కొనసాగిస్తున్నారని సమాచారంతో తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక అధికారి వెంట చీలపల్లి, కల్లపల్లి బేలూరు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



## మీటర్ రీడింగ్ కార్మికులకు పని భారం పెంచారు..

# కనీస వేతనం మరిచారు..

- పనికిదగిన కనీస వేతనం అమలు చేయాలని ఎస్ఈకి కార్మికుల వినతి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్)**
విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ కార్మికులుగా గత 20 సంవత్సరాలుగా పని భారం మోస్తూ ఎంత పని చేస్తున్న వేతనాలు పెంచడం మరిచారని మీటర్ రీడింగ్ కార్మికులు విద్యుత్ శాఖ యస్ ఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఎడి కార్యాలయం వద్ద రీడింగ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం అమలులో మీటర్ రీడింగ్ సందర్భంగా రేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్లతో పాటు ఫోన్ నెంబర్లను నమోదు చేసే కార్యక్రమంతో పని భారం మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న పరిబారంకు అనుగుణంగా మీటర్ రీడింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని వినతి పత్రంలో వివరించారు.



# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**జమ్మికుంట, ఫిబ్రవరి06( నినాదం న్యూస్ ):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సుకి నిరుపేదల ఆకలిని తీర్చడానికి అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా అమ్మినా కొన్నవారిపై చట్ట ప్రకారం కఠిన శిక్షలు చర్యలు తీసుకుంటామని వీణవంక ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ మంగళవారం ఉదయం వీణవంక మండలంలోని గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్ చేయుచుండగా చల్లూర్ అంబేద్కర్ కూడలి వద్ద ట్రాలీ ని చెక్ చేయగా అందులో సుమారు 40 క్వింటాల రేషన్ పి డి ఎస్ బియ్యం దర్శనం ఇచ్చాయని అన్నారు..ట్రాలీ డ్రైవర్ ఓదెల మండలం హరిపురం గ్రామమనికి చెందిన కాసరపు శ్రీనివాస్ తండ్రి గట్టయ్య, 44సం.లు కాగా వీణవంక కి చెందిన ఊబిది నరేష్ తండ్రి శంకర్ వద్ద ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తానని, ఇద్దరు కలిసి వీణవంక, శంకరపట్నము మండలం లో గల గ్రామలల్లోని ప్రజల వద్ద ఎలాంటి అనుమతి, లైసెన్సు లేకుండా అక్రమంగా కిలో ఒక్కటికి 13 రూపాయల చొప్పున కొనుగోలు చేసి 17 రూపాయలకు సిద్దిపేట శివారులో గల పౌల్ట్రీ/కోళ్ల ఫారాలలో కోళ్ల దాన కు అమ్ముకుంటు సొమ్ము చేసుకుంటన్నాము అని తెలిపారు. బియ్యంతో ఉన్న ట్రాలీ, డ్రైవర్ ని పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు..రేషన్ బియ్యం ను అక్రమంగా ఎవ్వరు అమ్మిన కొన్న కూడా ఉపేక్షించేది లేదు అని, అలాంటి వారికి సహాయము చేసిన చట్టవ్యతిరేకమైన చర్యగా భావించి, అవసరమైతే పిడి యాక్టు కూడా పెడుతామని వీణవంక మండల ప్రజలకు తెలిపారు.



# బాల్క సుమన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

- కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్

**కరీంనగర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధ్యక్షులు పంజల స్వామి గౌడ్ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంచల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో బాల్క సుమన్ పై కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా సోషల్ మీడియా వేదికపై కాంగ్రెస్ పార్టీపై మరియు పార్టీ కార్యకర్తలపై అసభ్య పదజాలంతో కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొడుతూ దుర్భాషలాడుతూ ఫేస్బుక్లో పోస్టు పెడుతున్న బిఆర్ఎస్ కార్యకర్త మేకల శేఖర్ పై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కిసాన్ కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్ , కంకణాల అనిల్,దన్నా సింగ్, పిట్టల హరి, కృప సాగర్, రుద్ర మనోహర్, దావ ప్రభాకర్, గువ్వల సత్యం, శ్రీరామ్, అంజయ్య, శ్రీనివాస్, మునగాల శీను, పెంట శేఖర్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## చలో సిద్దిపేట్ కదిలిన కాంగ్రెస్ వాదులు

**అల్వాల్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చలో సిద్దిపేట పిలుపుమేరకు అల్వాల్ సర్కిల్ నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఇందులో సర్కిల్ నాయకులు సూర్యకిరణ్, దేవేందర్, రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, కొండల్ రెడ్డి, ఉదయ్, టీఎస్ సంజీవ్ కుమార్, లక్ష్మారెడ్డి, కృష్ణ గౌడ్, సంతోష్, సర్వేష్ యాదవ్, ప్రవీణ్, అశోక్, ప్రవీణ్, మధుసూదన్, జ్యోతి యాదవ్ బబిత, శశికళ, గాయత్రి, వీనస్ మేరీ, కౌకూర్ కవిత, పద్మ, నీతాగ్లోరి, భోజిరెడ్డి, కెసిఆర్, జనార్దన్ రెడ్డి, తదితరులు తరలి వెళ్లారు.

## గద్దర్ విమలక్కకు మాత రామబాయ్ అవార్డ్



**అల్వాల్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** ప్రజా యుద్ధనౌక పాటల ప్రవక్త గద్దరన్న గారి సతీమణి గుమ్మడి విమలా గద్దర్ గారికి మాతా రామబాయ్ అంబేద్కర్ గారి అవార్డ్ కు ఎంపిక చేయబడినట్లు గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షులు సి ఎల్ యాదగిరి తెలిపారు. ఈ అవార్డును బుధవారం ట్యాంక్ బండ్ విగ్రహం దగ్గర శ్రమజీవి విమల గద్దర్ గారికి మాతా రామ బాయ్ అవార్డును అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గద్దర్ అభిమానులు. విద్యార్థి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోండి



**అల్వాల్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** ఆల్వాల్‌లో షాప్ టు షాప్ లైసెన్సు రెన్యూవల్ చెకింగ్ షాపుల లైసెన్ లేనివారు న్యూ షాప్ లైసెన్సు చేయించుకోవాలని మున్సిపల్ సిబ్బంది షాప్ టు షాప్ తిరుగుతూ షాపు యజమానులకు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది స్టాప్ జవాన్ చిత్తరి, ఎస్, ఎఫ్, ఏ ,లు వెంకటేష్, భాస్కర్, విష్ణు, స్వామి పాల్గొన్నారు.

## చలో సిద్దిపేట్ కార్యక్రమానికి తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్)**
ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ కార్పోరేటర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యం లో చలో సిద్దిపేట్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు నిర్వహిస్తున్న చలో సిద్దిపేట్ కార్యక్రమంకు వెళ్లడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, నాగేష్, శంకర్ రావు, కిషోర్, పద్మా, అంజమ్మ, చారి, బ్రమ్మయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.





# హైదరాబాద్ సహా 17 ఎంపీ స్థానాలు బీజేపీ టార్గెట్

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను సాధించడమే బీజేపీ లక్ష్యమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ తమ జాగీరని ఎంఐఎం భావిస్తోందని, పాతబస్తీలోని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారి బీజేపీని గెలిపించబోతున్నారని చెప్పారు. ఈరోజు కరీంనగర్ లోని 48వ డివిజన్ లోని బ్రాహ్మణవాడలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం 58వ డివిజన్ లో ఎంపీ లాడ్స్ నిధులకు సంబంధించి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఏమన్నారంటే,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ సహా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తోంది. ఇప్పటి వరకు హైదరాబాద్ ఎంఐఎం జాగీరని భావించారు. కానీ పాతబస్తీలోనూ హిందువులంతా ఓటుబ్యాంకుగా మారబోతున్నరు. హైదరాబాద్ పై కాషాయ జెండాను ఎగరేయబోతున్నం. అని చెప్పారు, ఈ కార్యక్రమం లో కార్పరేటర్ అనూప్ కుమార్, ఆడెపు కమలాకర్, రాజా నాగేంద్ర శర్మ, తోడుపునూరి చిట్టి,వార్డ్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల ఉద్యోగాల అని చెప్పి 60 ఉద్యోగాలతో ఆరంభం చేసిన ప్రభుత్వం

- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్ ):** అధికారంలోకి రాగానే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్సీ కోదండరాం ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 60 గ్రూప్ – 1 ఉద్యోగాల నోటిఫికేషన్ తో ఆరంభం చేసిందని ఈనెలాఖరు వరకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఒక లక్ష 99940 ఉద్యోగ ఖాళీలను గుర్తించి ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగ ఖాళీల వివరాలు స్పష్టం చేయడంతో పాటు వెంటనే నోటిఫికేషన్లు ఇస్తే నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి వీలుంటుందని, ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం గార్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారని, మిగతా ఒక లక్ష 99940 ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారో నిరుద్యోగులకు స్పష్టతనివ్వాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో 1,60083 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని, 42 వేల ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించిందని కోర్టు కేసుల కారణంగా నియామకాలు జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 2024 డిసెంబర్ 31 నాటికి ఇస్తామన్న 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వేల 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

# వీగిపోయిన అవిశ్వాసం...

ఎన్నో మలుపులు తిరిగి... మరెన్నో అంచనాలతో మొదలైన క్యాతనపల్లి మునిసిపాలిటీ అవిశ్వాస వ్యవహారం అంతే నాటకీయంగా వీగిపోయింది. చైర్మన్, వైస్ చైర్మన్ లు ఏమీ చేయలేరు.., తామెలాగూ అవిశ్వాసం గెలుస్తామనే నమ్మకంతో పదిహేడు మంది తీర్మానం పై సంతకాలు చేసి కలెక్టర్ కి ఇచ్చారు. ఐతే అనూహ్యంగా ప్రస్తుత చైర్మన్, వైస్ చైర్మన్లు కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో కాంగ్రెస్ నాయకులు గట్టిపట్టు మీద ఉండి మంగళవారం నాటి అవిశ్వాస తీర్మాన సమావేశానికి హాజరు కాకుండా చేశారు. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆగ్రహంతో ఊగిపోయారు.

– (రామకృష్ణాపూర్, నినాదం న్యూస్)





- ఊగిపోయిన కౌన్సిలర్లు...
- కాంగ్రెస్‌కే క్యాతనపల్లి చైర్మన్ గిరీ





మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. గత నెల పదిన పదిహేడు మంది కౌన్సిలర్లు ప్రస్తుతమున్న చైర్మన్, వైస్ చైర్మన్ లపై కలెక్టర్ కి అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. పత్రాలు పరిశీలించిన కలెక్టర్ ఫిబ్రవరి ఆరున అవిశ్వాసానికి తేదీ ప్రకటించి ప్రత్యేక అధికారిగా మంచిర్యాల ఆర్డీవో రాములును నియమించారు. తేదీ ప్రకారం ప్రత్యేక అధికారి రాములు మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం కోసం సమావేశం ఏర్పాటు చేశారు. అయితే పది రోజుల క్రితం ఆ పదిహేడు మంది కౌన్సిలర్లలో కొక్కుల స్రవంతి, పోలం సత్యనారాయణ, పనాస రాజయ్య, మేకల తిరుమలలు కాంగ్రెస్ లో చేరిపోయారు. దీంతో అంతకు ముందు కాంగ్రెస్ లో చేరిన వారు, చైర్మన్, వైస్ చైర్మన్ ల తో కలిపి కౌన్సిలర్ల సంఖ్య తొమ్మిదికి చేరుకుంది. దీంతో బిఆర్ఎస్ కూడా క్యాంపు నిర్వహించి ఆ కౌన్సిలర్లను దరి చేర్చుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేసింది. కానీ చివరి వరకు కూడా వీరు పదమూడు మంది మాత్రమే ఉండడం, కాంగ్రెస్ నాయకులు గట్టి పట్టు మీద ఆ తొమ్మిది మందిని అవిశ్వాస తీర్మాన సమావేశానికి రాకుండా చేయడంతో మంగళారం అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. అయితే నమ్మించి మోసం చేశారని, కేవలం రియల్ ఎస్టేట్, అక్రమ వ్యాపారాలు కాపాడుకోవడం కోసమే నలుగురు కౌన్సిలర్లు తమను మోసం చేశారంటూ అవిశ్వాస శిబిరం చైర్మన్ అభ్యర్థి పారిపెల్లి తిరుపతి సీనియర్ నాయకురాలు పార్వతి విజయ ఆరోపించారు. కాగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గడ్డం సంపత్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో చేసిన నినాదాలు అందర్నీ ఆలోచింపజేశాయి. 'దేవుడు లేడు, తల్లి లేదు, పిల్లలు లేరు, ప్రమాణాలు చేశారు మోసం చేశారు, దొంగల్లారా డౌన్ డౌన్..' అంటూ ఆయన అవిశ్వాస తీర్మాన సమావేశం నుంచి బయటికి వచ్చి నినాదాలు చేశారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు రేవల్లి ఓదెలు, జిలకర మహేష్, అలుగుల శ్రీలత, పారిపల్లి తిరుపతి, గడ్డం సంపత్ కుమార్, బొద్దుల రమ్య, జాడి శ్రీనివాస్, గడ్డం విజయలక్ష్మి, రామిడి ఉమాదేవి, ఎల్లబెల్లి గంటాలమ్మ ,బోయినపల్లి అనిల్ కుమార్, పార్వతి విజయ లు సమావేశానికి హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ నిర్ణయం మేరకు తమ భవిష్యత్ కార్యక్రమాలు ఉంటాయని వారు ప్రకటించారు. వీలైతే మూకుమ్మడి రాజీనామాలు చేసిందుకు కూడా వెనకాడ బోమన్నారు. కాగా క్యాంపు లో ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు విజయ దరహాసం చేస్తూ ఫోటోలు మీడియాకు పంపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోలికి వస్తే చూస్తూ ఊరుకోం

- బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకో
- కొరివి అరుణ్ కుమార్
- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు



**కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ హెచ్చరించారు. నిన్న బాల్క సుమన్ రేవంత్ రెడ్డి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు స్థానిక ఇందిరా చౌక్ లో నగర్ ఎస్సి అధ్యక్షులు లింగంపల్లి బాబు గారి ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ కల్వకుంట్ల పెంపుడు కుక్క అయిన బాల్క సుమన్ మతిభ్రమించి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని సుమన్ పద్ధతి మార్చుకోకపోతే ప్రతి చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఉస్మానియా విద్యార్థిగా చెప్పుకునే బాల్క సుమన్ చెప్పులు చూపించే సంస్కృతి ఎక్కడ నేర్చుకున్నావని ఆయన ప్రశ్నించారు. 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దళితులను మోసం చేసినప్పుడు నీ చెప్పులు ఎక్కడ పెట్టుకున్నావ్ అని, అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ప్రజల మన్నలను పొందుతున్న రేవంత్ రెడ్డి గారిని చూస్తే అసూయగా ఉందా అని ఆయన ఎద్దేవా చేశారు. వెంటనే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే ఎక్కడికక్కడ అడ్డుకొని అవసరమైతే భౌతిక దాడులకు కూడా సిద్ధపడతామని తెలంగాణలో తిరగనివ్వకుండా చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. తదనంతరం బాల్క సుమన్ మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెన్న రాజ మల్లయ్య, లింగంపల్లి బాబు, ఏం డి తాజ్, శ్రావణ్ నాయక్, అబ్దుల్ రహమాన్, శ్రీనివాస్ రెడ్డి కలువల రాంచందర్, సయ్యద్ అఖిల్,కుర్ర పోచయ్య, బాల బద్రి శంకర్ హస్త పురం రమేష్ జీడీ రమేష్, నాగప్రసాద్, దండి రవీందర్, పోరండ్ల రమేష్, సలీముద్దీన్, దన్న సింగ్, దీకొండ శేఖర్, కుంభాల రాజ్ కుమార్, అజీమ్, బారి, అస్థపురం తిరుమల,ముల్కల కవిత యోనా, జ్యోతి, నెల్లి నరేష్, నిహాల్ అహ్మద్ ,అక్బర్ , కీర్తి కుమార్ మాలోతు మహాలక్ష్మి, సిరికొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాకు పాల్పడ్డ ఆర్టిఏ మెంబర్ తోట శ్రీపతిరావు అరెస్టు

**కరీంనగర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** కరీంనగర్లోని వివేకానందపురి కాలనీకి చెందిన అనుమండ్ల రవీందర్ తండ్రి కొమురయ్య 49 సంవత్సరాలు అను వ్యక్తి 2014 సంవత్సరంలో మే నెలలో తీగల గుట్టపల్లి ప్రాంతంలోని, రోడ్ నం. 16, కార్తికేయ నగర్ లో 233/ఈ నందు 144 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసి, ఆ స్థలానికి బేస్మెంట్ నిర్మించుకున్నానని, నవంబర్ 2023వ సంవత్సరంలో బోర్ బావిని కూడా వేయించానని, ఇటీవలె ఇంటి నిర్మాణ కోసమై మున్సిపల్ ఆఫీస్ నుండి అనుమతి కూడా పొంది ఇంటి నిర్మాణం మొదలు పెట్టాడన్నారు, ఇదిలా ఉండగా గత నెల పదవ తేదీన రాత్రి సమయంలో ఏడు నుంచి 12 మంది గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా తన ఇంటి నిర్మాణ స్థలంలోకి చొరబడి అప్పటికే నిర్మించి ఉన్న 8 పిల్లర్లతో సహా అప్పటికే నిర్మించిన నీటి సంపు, నిర్మాణానికి ఉపయోగించే పరికరాలను నాశనం చేసి దాదాపు 4 లక్షల నష్టం కలుగచేసారని, అట్టి వీడియోలు సైట్ వద్ద వారు ఏర్పాటు చేసుకున్న



సీసీ కెమెరాలు యందు రికార్డు అయ్యిందని అనుమండ్ల రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. పోలీసులు జరిపిన విచారణలో కరీంనగర్లోని చైతన్యపురి కాలనీకి చెందిన తోట శ్రీపతి రావు, తండ్రి వెంకటేశ్వరరావు వయసు 50 సంవత్సరాలు అనే వ్యక్తి, పొన్నాల కనకయ్య, పవన్, సిరిపురం వెంకటరాజు మరి కొంతమందిని మనుషులను మాట్లాడి ఇంటి నిర్మాణం కూల్చవలసిందిగా ఆదేశించాడని పై నేరానికి పాల్పడ్డాడని తేలినందున యూ /సెకషన్ 447,427,120(%ఎ%) ఆర్ /వర్క్ 34 ఐపీ /సీ పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామన్నారు. విషయం తెలుసుకుని పరారీలో ఉన్న నిందితుడిని అరెస్టు చేసి పట్టుకునేందుకు స్పెషల్ టీం ను సైతం ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టామన్నారు ఎట్టకేలకు నిందితుడు హైదరాబాద్ లోని అంబర్ పేట్ తన సోదరుని నివాసంలో ఉన్నట్లు గుర్తించిన స్పెషల్ టీం పోలీసులు ఎంతో చాకచక్యంగా సోమవారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి మంగళవారం తెల్లవారు జామున కరీంనగర్ కు తీసుకువచ్చారు. నిందితుడిని గౌరవ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ కోర్టులో హాజరుపరచగా కేసును పూర్తిగా పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ తోట శ్రీపతిరావు అనే నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు. ఈ కేసులో విచారణ ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు.

# కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- కరీంనగర్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**కరీంనగర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ 2024-25 బడ్జెట్ లో బీసీ సంక్షేమం కోసం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటుపై ఏప్రిల్ 11లోగా ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు వరంగల్, కరీంనగర్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, 1931లో బ్రిటీష్ హయాంలో కులగణన జరిగిందని అన్నారు. యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి కులగణన చేపట్టినా సంబంధిత వివరాలను ప్రజల ముందు పెట్టలేదని చెప్పారు. బిహార్ లో కులగణన చేసినా కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని, కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని, అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా ముందడుగు వేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24 వేల మంది బీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, జడ్పీటీసీలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని



గుర్తు చేశారు. ఈ రీత్యా పరిపాలనలో బీసీ భాగస్వామ్యం ఉండాలంటే తక్షణమే జనగణన ప్రక్రియను ప్రారంభించాలని పునరుద్ఘాటించారు. అలాగే, బీసీల సంక్షేమ కోసం ప్రతి ఏటా రూ. 20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి ఈ 2024-25 బడ్జెట్ లో ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ కి చట్టబద్ధత కల్పించాలని, ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనగామా జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని అన్నారు. అంతేకాకుండా, అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దీనిపై ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి రాజేశం గౌడ్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు, నాయకులు బొల్ల శివశంకర్, రాజారాం యాదవ్, గుంజపడుగు హరి ప్రసాద్, వారాల శ్రీనివాస్, మిర్యాల్కర్ నరేందర్, జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, జిల్లా అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ జాగృతి మహిళా నాయకురాలు గందె కల్పన,ఆయా కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు తప్పవు

**జమ్మికుంట ఫిబ్రవరి 6:(నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం జమ్మికుంట ఎస్సై ఎస్ రాజేష్ పట్టుకున్నట్లు తెలిపారు. మానేరు నుండి ఇసుకను తరలిస్తూ సైదాబాద్ క్రాసింగ్ వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఇసుక ట్రాక్టర్ యజమాని రాచపల్లి శ్రీకాంత్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మరొక ట్రాక్టర్ ను ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న మరొక ట్రాక్టర్ ను పట్టుకొని ఎం వి ఐ హుజురాబాద్ కి పంపించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు



తీసుకుంటామని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వాటి సమాచారం తమకు అందించాలని ఎస్సై కోరారు.



## నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ అభివృద్ధి చేస్తా..

- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డి

**జగిత్యాల, ఫిబ్రవరి 06(నినాదం న్యూస్):** జగిత్యాల నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఆయన ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి నూకపల్లి అర్బన్ నిరుపేదల హౌసింగ్ కాలనీ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల సమీపంలో నూకపల్లి వద్ద 3600 రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి ఎన్నికలకు ముందు భారాస ప్రభుత్వం లబ్దిదారులకు అందించిందని తెలిపారు. అయితే ఇళ్లు నిర్మించారు కానీ విద్యుత్, తాగునీరు, మురుగు కాలువలు లేక పోవటంతో నివాసాల్లో లబ్దిదారులు ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. ఖాళీగా ఉంటున్న నివాసాలకు సమస్యను పరిష్కరించేందుకు లబ్దిదారులతో కలిసి ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి రెండు పడక గదుల ఇళ్లను పరిశీలించారు. సమస్యలను తెలుసుకున్న ఆయన నిధులు విడుదల చేస్తానని, మూడు నెలల్లో ఇళ్లలో ఉండే విధంగా డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు కల్పిస్తామని హామి ఇచ్చారు.

## మహిళలు, చిన్నారుల సంరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- భరోసా కేంద్రాన్ని వర్చ్యువల్‌గా ప్రారంభించిన డి.జి.పి



**జగిత్యాల, ఫిబ్రవరి 06(నినాదం న్యూస్):** మహిళ భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యానిస్తూ, భరోసా సెంటర్ ద్వారా మహిళల, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మహిళలు,చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భరోసా కేంద్రాల ఏర్పాటులో భాగంగా రాష్ట్ర డీజిపి రవిగుప్తా డీజిపి కార్యాలయం నుండి 08 జిల్లాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలను వర్చ్యువల్ గా ప్రారంభించారు. ప్రధాన కార్యాలయం నుండి జరిగిన ఈ కార్యక్రమంలో ఉమేన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజిపి శిఖా గోయల్ ఐపిఎస్,అడిషనల్ డీజిపి సీఐడి మహేష్ భగవత్ ఐపిఎస్,మల్టీ జోన్ ఐజీ తరుణ్ జోషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళ భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యానిస్తూ, భరోసా సెంటర్ ద్వారా మహిళల, పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు ద్వారా భాదిత మహిళలకు షెల్టర్ కల్పించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్లో కేసు నమోదు మొదలుకొని, చివరి వరకు అన్ని తానై వెన్నంటి వుంటూ బాధిత మహిళలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ చట్టాలన్నీ పోక్సో చట్టం మరియు పిల్లల చట్టాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. బాధితులకు బరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు, హత్యాచారం, బాధిత మహిళలకు, పిల్లకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజిస్ట్ ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు.మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను ,హింసను తగ్గించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యం అని కావున మహిళలు, యువతులు, బాలికలకు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీ వేంకట స్వామి, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు,నాగేశ్వర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ జానిమియా భరోసా సిబ్బంది పాల్గొన్నారు.



## భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(నినాదం న్యూస్):** వనపర్తి జిల్లాలో మహిళల, బాలికల భద్రతకు భరోసానిస్తున్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కే రక్షితమూర్తి మంగళవారం రోజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మృగాల చేతుల్లో లైంగిక దాడులకు గురై, నిసహాయ స్థితిలో ఉన్న బాధితులకు అండగా నిలిస్తూ, సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో ఆవిర్భవించిందే భరోసా కేంద్రం. అని అన్నారు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, లైంగిక వేధింపుల నుండి బయటపడండి.. జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి, తెలిపారు. ఈ భరోసా కేంద్రానికి నోడల్ అధికారిగా అదనపు.ఎస్పీ. శ్రీ రామదాసు తేజావత్ గారు ఉంటారని, నోడల్ అధికారి గారి సలహాలు, సూచనల మేరకు ఈ భరోసా కేంద్రం సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ఈ భరోసా కేంద్రానికి కావలసిన నెలవారి, బిల్స్, విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ మొదలైన ఫండ్స్ విమెన్ సేఫ్టీ వింగ్ ఆద్వర్యంలో అందించడం జరుగుతుందని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ మధుసూదన్ టౌన్ ఎస్ఐ శ్రీ జయన్న షి టీమ్ ఎస్సై శ్రీమతి ఇందిరా షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ శ్రీనివాస్ మరియు భరోసా సిబ్బంది షి టీమ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అరిచే కుక్క కరవదురా.. లుచ్చా బాల్క సుమన్

● కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు



**కేసముద్రం ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** కెసిఆర్ కాళ్ల దగ్గర చెప్పులు మోసే ఓ పనికిమాలిన కుక్క బాల్కా సుమన్... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి కాదు బిడ్డ నీది.. వెంటనే క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో ఉరికిచ్చి..ఊరికిచ్చి కొడతాం బిడ్డ.. తెలంగాణ సంపదను అంతా దోచుకుని ఫామ్ హౌస్ లోని నేలమాలిగల్లో దాచి పెట్టిన కేసీఆర్ భరతం త్వరలోనే పడతాం బిడ్డ... అరె ఓ రండ బల్క సుమన్ మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసైగా చేస్తే చాలునిన్ను పాతాళనికి తోక్కడం ఖాయం..నువ్వు కేసీఆర్,కేటీఆర్ సంకనాకి ఎన్ని కుంభకోణాలు చేశావో అన్ని బయటపెడతాం రా దొంగ..త్వరలోనే తెలంగాణలో నువ్వు ఎక్కడ తిరిగిన అడ్డుకుంటాం.. కెసిఆర్ చెప్పులు మోసే కుక్క.. నువ్వు చూపించిన చెప్పుతోటి నిన్ను కొడతం రా లుచ్చా..బద్మాష్.. ఖబర్దార్..వెంటనే మా నాయకుడు రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పు బిడ్డ.. ఇప్పటి కైనా నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు లేదంటే నిన్ను రాష్టం లో ఎక్కడ నిన్ను తిరగనియ్యం అని అన్నారు.

## బాల్క సుమన్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ సోమవారం చేసిన అనుచిత వ్యాఖ్యలపై భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కాదాసు రాజేష్ ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అలాగే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమన్నాయి. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

# చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



**జమ్మికుంట, ఫిబ్రవరి06( నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను ఖండిస్తూ ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కనుమల్ల సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కనుమల్ల సంపత్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఓటమి ని తట్టుకోలేక ఇలాంటి అసభ్యకరమైన మాటలకి పాలపడుతున్నారని, రేవంత్ రెడ్డి పై చేసిన వాఖ్యలకి బాల్క సుమన్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల మాల వేసి చెప్పుతో కొట్టి బాల్క సుమన్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు.. అనంతరం ఇల్లందకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజ్ కుమార్ కి బాల్క సుమన్ పై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని పిటిషన్ ఇచ్చినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కనుమల్ల రామకృష్ణ,పెద్ది కుమార్,మారుపల్లి ప్రశాంత్,గుండారపు సాయి,బొమ్మ శ్రీనివాస్, దంసాని తిరుపతి,భోగం సాయిరాం, మానసాని రవి,గూడెపు ఓదెలు,మేకల సురేష్,మారపల్లి రమేష్,పెరుమండ్ల రవికుమార్, మారుపెల్లి వంశీ,తాడెం కుమారస్వామి,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ద్రోహి బాల్క సుమన్

● కెసిఆర్‌కు కొమ్ము కాస్తున్న నీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయం
● బేషరతుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి
● కాంగ్రెస్ దళిత సీనియర్ నాయకులు వేల్పుల వెంకన్న మాదిగ



**తొర్రూరు ఫిబ్రవరి 06 (నినాదం న్యూస్):** చెన్నూరులో చెల్లని రూపాయి దొరల బానిస బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పిచ్చి పిచ్చిగా వాగితె తాట తీస్తామని కాంగ్రెస్ దళిత సీనియర్ నాయకులు వేల్పుల వెంకన్న మాదిగ అన్నారు. మంగళవారం స్థానిక డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉస్మా నియా యూనివర్శిటీ లో అమాయకపు విద్యార్థులతో చెలగాట మాడి టికెట్ తెచ్చుకున్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తిండికి లేక రబ్బరు చెప్పులతో తిరిగే నువ్వు ఇవాళ అడ్డగోలుగా వందల కోట్లు కూడ బెట్టుకున్నావ్ ఇన్ని వందల కోట్ల ఆస్తులు నీకు ఎలా వచ్చాయో బహిరంగ చర్చకు సిద్ధమా అని బాల్క సుమన్ కు వెంకన్న సవాల్ విసిరారు. బడుగు బలహీన వర్గాల ద్రోహి కెసిఆర్ కొమ్ము కాస్తు దళిత జాతి కి కళంకం తెస్తున్న నీకు తగిన బుద్ధి చెబుత్సమని హెచ్చరించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర మంత్రులను సైతం లెక్క చేయకుండా అహంకార పదజాలంతో కెసిఆర్ దూషించినపుడు ఎందుకు కెసిఆర్ ను చెప్పుతో కొట్టలేదన్నారు. చిల్లర మాటలు చేతలు ప్రవర్తన చూసి విసిగిపోయిన చెన్నూరు ప్రజలు నిన్ను తిరస్కరించారన్న విషయం మరచి పదవి వ్యామోహం తీరక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకులు చెవాకులు పేలితే తెలంగాణ ప్రజానీకం బట్టలూడదీసి కొడతారని అన్నారు. రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి కి వస్తున్న ఆదరణ చూడలేక బిఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతూ పిచ్చి పిచ్చి గా వాగుతున్నారాన్నారు. మరోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే బిఆర్ఎస్ ను ప్రజలు ప్రతి పక్షంగా కూడా తిరస్కరిస్తారన్నారు బాధ్మాష్ బాల్క సుమన్ లాంటి వ్యక్తులు ప్రజాస్వామ్యంలో నాయకులుగా చెలామణి అవ్వడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు బాధ్యతగా హుందాగా ప్రవర్తిచాలని... ప్రజా స్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదు తక్షణమే బేషరతుగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమా పణలు చెప్పాలని.. లేని పక్షంలో బాల్క సుమన్ ఇంటిని ముట్టడించి తెలంగాణ సమాజంలో తిరగకుండా అడ్డుకుంటామని వెంకన్న మాదిగ హెచ్చరించారు.

# బేషరతుగా ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి

● టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్




**జమ్మికుంట, ఫిబ్రవరి06( నినాదం న్యూస్):** చెన్నూరు లో చెల్లని రూపాయి బానిస సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై పిచ్చి పిచ్చిగా వాగితె తాట తీస్తాం అని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు.. మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్శిటీ లో అమాయకపు విద్యార్థులతో చెలగాటమాడి టికెట్ తెచ్చుకొని తిండికి లేక రబ్బరు చెప్పులతో తిరిగే నువ్వు ఇవాళ అడ్డగోలుగా వందల కోట్లు కూడబెట్టవని ప్రశ్నించారు.. బడుగు బలహీన వర్గాల ద్రోహి కెసిఆర్ కొమ్ము కాస్తు దళిత జాతి కి కళంకం తెస్తున్న నీకు తగిన బుద్ధి చెబుతాం.. కెసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర మంత్రుల ను సైతం లెక్క చేయకుండా తీవ్ర పదజాలం తో కెసిఆర్ దూషించినపుడు ఎందుకు కెసిఆర్ ను చెప్పుతో కొట్టలేదు అని గుర్తుచేశారు.. నీ చిల్లర మాటలు చేతలు ప్రవర్తన చూసి విసిగిపోయిన చెన్నూరు ప్రజలు నిన్ను తిరస్కరించారు అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకులు చెవాకులు పేలితే తెలంగాణ ప్రజానీకం బట్టలూడదీసి కొడతారు అని, రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి గారికి వస్తున్న ఆదరణ చూడలేక బి ఆర్ ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతూ పిచ్చి పిచ్చి గా వాగితే కాంగ్రెస్ కార్యకర్తలం చూస్తూ ఊరుకోం ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే బిఆర్ఎస్ ను ప్రజలు ప్రతిపక్షంగా కూడా తిరస్కరిస్తారు అన్నారు.. సుమన్ లాంటి వ్యక్తులు ప్రజాస్వామ్యం లో నాయకులుగా చెలామణి అవ్వడం సిగ్గుచేటు అని ప్రతిపక్షంలో ఉన్నపుడు బాధ్యతగా హుందాగా ప్రవర్తిచాలి అన్నారు.. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదు తక్షణమే బేషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో బాల్క సుమన్ ఇంటిని ముట్టడించి తెలంగాణ సమాజంలో తిరగకుండా అడ్డుకుంటాం ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందమల్ల బాబు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బిఆర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుబాసి బాబు, హుజురాబాద్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మిడిదొడ్డి రాజు, జంగా అనిల్, గడ్డం రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# అసలు దళితబంధు ఆపింది ఎవరు

- దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నది ఎవరు
- అధికారంలో ఉండి దళితులను ఆగం చేసింది మీరు కాదా
- టిఆర్ఎస్ పార్టీపై మండిపడుతున్న దళిత సంఘాలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్):** ఈరోజు జమ్మికుంట మండలంలోని విలేకరుల సమావేశంలో రాచపల్లి సాగర్ మాట్లాడుతూ అసలు దళిత బంధు రెండో విడత ఆపింది ఎవరు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి అలాగే అప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి దళిత బంధు రెండో విడత ఇవ్వడానికి రెండు నెలల కాలం ఉన్నప్పటికీ ఇవ్వకుండా దళిత బందుకు సంబంధించిన ఆఫీసర్లను భయభ్రాంతులకు గురిచేసి రెండో విడత ఆపి మళ్ళీ రెండో విడత మంజూరు చేయాలని చెప్పడం సరికాదు అలాగే ఇప్పుడున్న ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం కూడా సరికాదు పైగా ఏదో ప్రజలపై ప్రేమ చూపినట్టు ప్రవర్తిస్తే ప్రజలు ఎవరు కూడా నమ్మడానికి లేరు అలాగే దొంగనే దొంగ దొంగ అన్నట్టు ఇప్పుడేమో మీడియా ముందుకు వచ్చి రెండో విడత మంజూరు చేయాలని మాట్లాడడం మంచిది కాదు అని చెబుతూనే ఇలాంటి మాటలు మాట్లాడే ముందు మనం ప్రజలకు ఏం చేశామో అనే విషయాన్ని ఒకసారి ఆలోచించుకోవాలి లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం రానున్న రోజుల్లో తప్పకుండా చెబుతారని గుర్తు చేస్తూ అలాగే దళిత బంధు రెండో విడత మంజూరు విషయంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రెండో విడత గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా రెండో విడత మంజూరు చేసే వరకు ప్రజల పక్షాన తప్పకుండా పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు వడ్లూరి అరుణ్ దళిత సంఘాల నాయకులు చంద్రగిరి రజినీకాంత్ కొలుమూరి రవీందర్ రాచపల్లి అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# ముందుగా ముఖ్యమంత్రి మాటలు వెనుకకు తీసుకోవాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ నజీర్

**కేసముద్రం ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) :** మంగళవారం రోజున టిఆర్ఎస్ మండల పార్టీ విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి అనవసరమైన వ్యాఖ్యలు చేయడం వల్ల గౌరవ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ స్పందించడం జరిగింది. అదే రాష్ట్ర ముఖ్యమంత్రి సంస్కారంతో ఆయన విమర్శలు చేస్తే బాగుండేది, అది మరచిండు కాబట్టి తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ ప్రజల అభివృద్ధి ప్రదాత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసినాడు కాబట్టే తన సమన్వయాన్ని కోల్పోయి బాల్క సుమన్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చి నాడు తప్ప వేరే ఉద్దేశంతో కాదు . అతని దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం అధికారపక్షంలో ఉండి సిగ్గుచేటు, రాజకీయాల్లో అధికార పక్షం ప్రతిపక్షం సమన్వయంతో విమర్శలు చేస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు కానీ అధికారపక్షం నేతలే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి సమన్వయం కోల్పోయి ఇష్టం వచ్చినట్టు తన భాషలో మాట్లాడుతున్నాడు కాబట్టి బాల్క సుమన్ భాషలో మాట్లాడినారు దీనిని మీకు తప్పు అనిపించినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడినది తప్పుగా పరిగణించి తప్పక తెలుసుకోవాల్సింది మీరు దీనికి మీ శాసనసభ్యులు కొంతమంది అభ్యంతరం తెలిపినారు వాళ్లకు దురుసుగా సమాధానం ఇచ్చి



కప్పిపుచ్చుకున్నాడు భవిష్యత్తులో ఇలాంటి ప్రభుత్వానికి అధినేత అయి ఉండి ఇలాంటి వాక్యాలు చేస్తే ప్రజలు క్షమించారు భవిష్యత్తులో ప్రజా సంక్షేమం సుపరిపాలన అందించాలంటే ఇలాంటి వాక్యాలు విమర్శలు చేసి ప్రతిపక్షాలను రెచ్చగొట్టవద్దు. ఇంకా ప్రతిపక్షాలు రెచ్చిపోయిన కూడా సమన్వయంతో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజా పరిపాలన అందించాలి తప్ప తప్పుచేసి ప్రతిపక్షాల మీపై నిందలు మోపడం మానుకోవాలని టిఆర్ఎస్ మండల పార్టీ కేసముద్రం కోరుచున్నది భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిణామాలు సంభవిస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాము అని మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు నల్లా కిరణ్ కుమార్ తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించాలి

- బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఘనం నరసింహ కురుమ

**చౌటుప్పల్ ఫిబ్రవరి 6( నినాదం న్యూస్) :** ఎన్నో సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యగా వారదిగా ఉండి, తమ వృత్తినే జీవనాధారంగా నమ్ముకొని జీవిస్తున్నారని అటువంటి నిరుపేదలైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలను ఇచ్చి ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఘనం నరసింహ కురుమ ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల 113 ,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని కోరుతూ అలాగే అట్టి ప్రభుత్వ భూములలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాల ఇవ్వాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జర్నలిస్టులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జర్నలిస్టులకు పూలదండలు వేసి తన



సంఘీభావం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రస్తుతం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఎంతో నిజాయితీగా, నిబద్ధతగా నిజాలను బయటకు తీస్తూ సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. అటువంటి విలేకరులకు ఇంతవరకు కూడా ఇంటి స్థలాలు దక్కకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వారికి బీమా సౌకర్యాలు కూడా కల్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల వర్కింగ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.





## మాటేటి గట్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు..

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 6 ( నినాదం న్యూస్):** గత నెల గుండె పోటు తో మృతి చెందిన పూస ల మాజీ సర్పంచ్,ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మా టేటి గట్టయ్య కుటుంబాన్ని ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు మంగళవారం పరామర్శిం చారు. ఈ మేరకు గట్టయ్య ఇంటికి వెళ్లి ఎమ్మె ల్సీ వారి తనయుడు ఐపీఎస్ పాఠశాల కర స్పాండెంట్ సంజీవ్ కుమార్ ను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం గట్టయ్య చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్సీ వెం ట చక్రదర్ రావు,కోడం అజయ్,మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ పల్లా సురేష్ , పడాల స్వామి గౌడ్,పడాల సతీష్,ఆరెపల్లి రా హుల్,తోట వెంకటేష్ పటేల్,ఆరెపల్లి రాకేష్, స త్యం,ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

## మనోవేదనతో పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య...





**పరకాల ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) :** మనోవేదనతో విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది .స్థానికుల కథనం ప్రకారం పట్టణంలోని శారద గురుకుల పాఠశాలలో ఊరుగొండ కార్తికేయ టెన్త్ క్లాస్ చదువుతున్నాడు. రోజులో భాగంగా సోమవారం పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు శ్రీశైలం మిల్లు సమీపంలో తాత బిక్షపతి కిరాయి ఉంటున్న ఇంటి నుండి పాఠశాలకు వెళ్లి ప్రీ ఫైనల్ పరీక్ష రాసి తిరిగి తాత ఇంటికే వచ్చాడని, మంగళవారం పాఠశాలకు వెళ్లకుండా తండ్రి రాజేందర్ దగ్గరికి వెళ్లడంతో అక్కడ ఏం జరిగిందో తెలియదు. మధ్యాహ్నం తాతమ్మలు బిక్షపతి ,సుగుణలు ఇంటి వద్ద లేకపోవడంతో మనోవేదనతో బాధపడుతూ ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకోవడంతో చూసిన స్థానికులు వెంటనే కొన ఊపిరితో ఉన్నాడని భావించి ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు మృతి చెందారని తెలపడంతో స్థానికులు తల్లిదండ్రులకు సమాచారం అందజేసినట్లు స్థానికులు తెలిపారు.



# వరి రైతులను ముంచేస్తున్న మూషికాలు...!

**మునగాల, ఫిబ్రవరి 6( నినాదం న్యూస్) :** మూషికాలతో మునగాల మండల పరిధిలో వరి పంట సాగు చేస్తున్న రైతన్నలకు పంట నష్టం తప్పడం లేదు. ఈ యాసంగి ఆ నష్టం ఎక్కువగా ఉన్నట్టు రైతులు ఆరోపిస్తున్నారు. భూగర్భ నీటి కొరత, నాగార్జునసాగర్ నీరు రాకపోవడంతో చాలామంది రైతులు వరి పొలాలు సాగు చేయకపోవడంతో బీడు భూముల నుంచి ఎలుకలు నేరుగా పొలాల్లోనే నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయని, గతంలో అన్ని పొలాలు ఉండడంతో అందరి పొలాల్లోకి వెళ్ళేయి, అందువల్ల అందరు రైతులు నష్టపోయేవారు. ఇప్పుడు వరిసాగు విస్తీర్ణం తక్కువగా ఉండటంతో వరి పొలం నాటు పెట్టిన రైతులు మాత్రమే ఎక్కువ మొత్తంలో నష్టపోతున్నారు. ఎలుకల వల్ల ఎకరానికి 5నుంచి 6 బస్తాల దిగుబడి తగ్గుతుందని రైతులు అంటున్నారు. ప్రస్తుతం యాసంగిలో వరి సాగుచేసిన భూముల్లో ఎక్కువగా ఎలుకల బెడద ఉంది. సాగునీరు లేకపోవడంతో రైతులు బోర్లు బావుల కింద నాట్లు వేశారు. ఆయకట్టు చాలా వరకు తగ్గిపోయింది. కొన్నిచోట్ల ఒకరిద్దరు నాట్లు వేయగా.. మిగతావి బీడ్లు గానే ఉన్నాయి. మరికొన్నిచోట్ల అక్కడక్కడ నాట్లు వేశారు. నాట్లు వేసిన 20 రోజులు నుంచి ఎలుకల బెడద ఉంటుందని, నాట్లు వేసినంక మొదటిసారి యూరియా చల్లిన తర్వాత వారం రోజులకు వరి దుబ్బు తీపిగా మారుతుందని అప్పటినుంచి వరిని ఎలుకలు తింటుంటాయని, వరి పొట్ట దశలో ఉన్నప్పుడు ఎలుకల ఉధృతి ఎక్కువగా ఉంటుందని, అనంతరం గింజ పాలు పోసుకునే ముందు వరి మొక్క తీయగా ఉండటంతో పాలు గింజలో ఉండడంతో అవి ఎలుకలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. ఆ సమయంలో ఎలుకలు పిల్లలు చేసి ఉండడంతో పెద్దవి, చిన్నవి అన్ని పొలం లోకి వస్తాయని, ఒకవేళ పొలంలో నీళ్లు లేకపోతే వరి మొత్తాన్ని తినేస్తాయి. ఇలా ఎకరం పొలంలో అనేకచోట్ల వరిని కొరికేస్తాయి. దాంతో ఆ దుబ్బులో ఉండే వరికి కంకులు లేక దిగుబడి తగ్గిపోతుంది. బీడు భూముల్లో ఉండే ఎలుకలకు ఆహారం లేక వరి పొలాల్లోకి వస్తున్నాయి. దానివల్ల వరి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఎలుకల నివారణకు ఖర్చు పెరిగిపోతుందని, రైతులు అనేక పద్ధతుల్లో నివారణ చర్యలు చేపడుతున్నారు. గతంలో బొరియల వద్ద పొగ పెట్టి ఎలుకలను చంపేవారు. బియ్యం లో మందు కలిపి వరాలపై బొరియలు ఉన్నచోట పెట్టేవారు. ఆ తర్వాత ఎలుకల మందు ప్యాకెట్లు పెట్టి చంపేవారు. మరికొన్నిచోట్ల క్రిమిసంహారక మందులను బియ్యంతో కలిపి ఆరబెట్టి రోజంతా మూటగట్టి మరుసటి రోజు వరాలపై అక్కడక్కడ బియ్యపు గింజలను పోసేవారు. దీనికి తోడు వరి పంట వేసిన దగ్గర నుంచి చేతికి వచ్చేవరకు ఎకరానికి 500 వరకు తీసుకొని ఎలుకల నివారణ చర్యలు చేసేవారు. వీటికతో పాటు ఎలుకల కోసం వరాల మీద బుట్టలతో పట్టి ఎకరానికి 100 బుట్టలు పెట్టి 500 నుంచి 600 తీసుకునేవారు. బుట్టలో క్రిమిసంహారక మందు కలిపిన బియ్యం కానీ, ఉల్లిగడ్డలు కలిపిన ధాన్యం పోసి వుచ్చువేసి బొరియలు ఉన్నచోట ముందు రోజు సాయంత్రం పెడితే సాయంత్రం ఎలుకలు బుట్టలో పడతాయి. ఇలా అనేక పద్ధతిలో రైతులు నివారణ చర్యలు చేపడుతున్నారు. దీనివల్ల ఎరుకల నివారణ కోసం ఖర్చు ఎక్కువవుతుంది.



# అవంతిపురం భూదేవి- శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాలు..

**మిర్యాలగూడ ఫిబ్రవరి 6 ( నినాదం న్యూస్ )** అవంతిపురం భూదేవి -శ్రీదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 13 14 15 తేదీలలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులు డాక్టర్ పి శరత్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అనంతపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరుడికి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతం గా నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా 13వ తేదీ ఉదయం నుండి ప్రభాత సేవ, గో సేవ,బిందె తీర్థం,పంచామృత అభిషేకం,ప్రభోది నివేదన,మంత్ర పుష్పం,తీర్థ ప్రసాదాల వినియోగం, భక్తుల నుండి తలంబ్రాల స్వీకరణ జరుగుతాయని అదేవిధంగా 14వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు విశ్వక్సేన పూజ,అభిషేకములు,నిత్య హెూమం,ఆలయ బలిహరణ, స్వామి వారి ఎదుర్కోళ్ళు,అనంతరం





స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాల నిర్వహణతో పాటుగా శ్రీ పంచమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదిన వేడుకలు కూడా నిర్వహిస్తున్నామని ,ఈ సందర్భంగా విశేష పూజలతో పాటు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస ఏర్పాట్లు,అన్నదాన కార్యక్రమాలను చేశామన్నారు.15వ తేదీ విశిష్ట పూజలతో తీర్థ ప్రసాదాల వినియోగం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. సమావేశంలో ఆలయ ఈవో కే రామచంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# నెరవేరనున్న కోదాడ ప్రజల కల

- వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు...తీరనున్న బాధలు..
- 60 రోజులలోనే చకచకా పరుగులు పెడుతున్న పనులు..
- కోదాడ హుజూర్నగర్‌పై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేకమైన దృష్టి
- మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేసే అవకాశం
- ప్రచార ఆర్భాటాలు కాకుండా పనిపైనే దృష్టి
- ప్రశంసలు కురిపిస్తున్న కోదాడ
- హుజూర్నగర్ నియోజకవర్గం ప్రజలు...




**కోదాడ, ఫిబ్రవరి 6(నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గ ప్రజల కల నెరవేరనుంది. ఎన్నో ఏండ్లుగా ఉన్నటువంటి సమస్యకు తెరపడనుంది. నేడు కోదాడ పట్టణం లో 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపనతో ప్రజల బాధలు తీరనున్నాయి. అధికారులు పాలకులు మారిన కోదాడ ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి మాత్రం ఏర్పాటు కాలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో అనేకమార్లు ఇదిగో చేస్తున్నమంటూ కాలయాపన చేశారే తప్ప ఆసుపత్రిని అభివృద్ధి చేయడంలో మాత్రం పూర్తిస్థాయిలో వెనకడుగు వేసారని ప్రజలే ఆరోపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 60 రోజులలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చౌరవతో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. హైదరాబాదు నుండి విజయవాడ జాతీయ రహదారి పరిధిలో,అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న కోదాడకు 30 పడకల ఆసుపత్రి మాత్రమే ఉండడంతో ఏదైనా పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా చికిత్స అందగా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించాల్సి వచ్చేది. ప్రజల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నేటి నుండి అటువంటి ఇబ్బందులు లేకుండా ఆస్పత్రి అభివృద్ధి చెందుతూ ఉండడంతో పట్టణ ప్రజలు నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేడు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా నేడు వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నారు. పనులు కూడా పూర్తిస్థాయిలో వెంటవెంటనే జరిపి త్వరితగతిన ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మేయర్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు,ఎస్. ఈ సత్యనారాయణతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావాల్సిన నిధులు,అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చ నిర్వహించారు.అందులో భాగంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,డ్రైనేజ్ లు,పార్క్ ల అభివృద్ధి,ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ, రోడ్ ప్యాచ్ వర్క్స్ ,విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల



కొమ్మలు,వాటి తొలగింపు, లేక్ డెవలప్మెంట్, వంటి విషయాలపై ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్ ,శానిటేషన్,ఎలక్ట్రికల్, హార్టికల్చర్,ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.